

ఉదయం * PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
23—3—1977
THEANDHRAPATRIKA
Regd H / VJ No 49

FOUNDER · DESODDHARAKA K. NAGESWARA RAO

పుటలు 6
వెల 30 పైసలు



గురువారం జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు

అద్వానీ వెల్లడి: శుక్రవారం నుంచి పార్లమెంటు సమావేశం ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 22 : లోక్‌సభ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన జనతా పక్షం తన నాయకుని ఎన్నుకొన్న తర్వాత గురువారం నాడు కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది.

జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్ కె. అద్వానీ నేడిక్కడ పత్రికా విలేకరుల సమక్షంలో యీ విషయం తెలుపుతూ, శుక్రవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కాగలవని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

పార్టీ నాయకుని ఎన్నిక జరిగి మూడు, జనతాపార్టీలో, ప్రజాస్వామ్య కాంగ్రెస్ విలీనం సమస్య నిర్ణయం కాగలదని ఆయన చెప్పారు.

రేపు రాజధానికి వస్తున్న శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఉభయ పార్టీల నాయకులతోను చర్చలు జరుపుతారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు తన మంత్రివర్గం రాజీనామాను ఓడ్డించారు కొత్త ప్రభుత్వం ఏర్పాటుఅయ్యే వరకు అధికారంలో కొనసాగవలసిందిగా తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి డి జెత్తి శ్రీమతి గాంధిని కోరారు

జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ మొరార్జీ దేశాయ్ పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఎన్నికోవడం ఎట్లు పార్టీ సభ్యులు సుముఖంగా ఉన్నట్లు కనిపిస్తున్నది అయితే కొందరు సభ్యులు ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రధానిగా ఎన్నుకోవాలని కోరుతున్నారు నాయకుని ఎన్నిక సమస్య రూపం ధరిస్తే, ఈ విషయంలో జోక్యం చేసుకుని, నిర్ణయం చేయవలసిందని శ్రీ జయప్రకాశ్‌ను జనతాపార్టీ నాయకులు కోరవచ్చు

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ రేపు వస్తున్నారు ఆయన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి కూడా హాజరవుతారా అని అడగ్గా, జనతాపార్టీ సభ్యులందరు హాజరవుతారని ఆయన జవాబిచ్చారు

"దేశం నామీద ఉంచగలిగిన బాధ్యతను నిర్వర్తించడానికి నేనెక్కడా వెనుకంజ వేయలేదు" అంటూ ప్రజాస్వామిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ ప్రధాని పదవి స్వీకరణకు తమ పంపిణ్చుతుందు ఎన్నికల విలేకరుల సమక్షంలో వెల్లడించినప్పటికి తనంతతాను గా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే శక్తిని జనతాపార్టీ పొందించుకున్నందుకు ఆయన, ఆయన పార్టీ అటో యిటో తేల్చగల స్థితిని కోల్పోయారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఆయన తరువాత హోక్యం చేసుకుంటే తప్పు శ్రీ రామ్ ప్రధాని కాగల అవకాశాలు అంతగా లేవు జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ మొరార్జీ దేశాయ్ పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఎన్నికోవడం ఎట్లు పార్టీ సభ్యులు సుముఖంగా ఉన్నట్లు కనిపిస్తున్నది అయితే కొందరు సభ్యులు ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రధానిగా ఎన్నుకోవాలని కోరుతున్నారు నాయకుని ఎన్నిక సమస్య రూపం ధరిస్తే, ఈ విషయంలో జోక్యం చేసుకుని, నిర్ణయం చేయవలసిందని శ్రీ జయప్రకాశ్‌ను జనతాపార్టీ నాయకులు కోరవచ్చు

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ రేపు వస్తున్నారు ఆయన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి కూడా హాజరవుతారా అని అడగ్గా, జనతాపార్టీ సభ్యులందరు హాజరవుతారని ఆయన జవాబిచ్చారు

"దేశం నామీద ఉంచగలిగిన బాధ్యతను నిర్వర్తించడానికి నేనెక్కడా వెనుకంజ వేయలేదు" అంటూ ప్రజాస్వామిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ ప్రధాని పదవి స్వీకరణకు తమ పంపిణ్చుతుందు ఎన్నికల విలేకరుల సమక్షంలో వెల్లడించినప్పటికి తనంతతాను గా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే శక్తిని జనతాపార్టీ పొందించుకున్నందుకు ఆయన, ఆయన పార్టీ అటో యిటో తేల్చగల స్థితిని కోల్పోయారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

జనతాపార్టీలోని భాగాలయిన భారతీయ లోక్‌దళ్, సోషలిస్టుపార్టీ జనతాపార్టీలో విలీనానికి సంబంధించిన లాంఛనాలను ఈ వారమే పూర్తిచేశాయని శ్రీ అద్వానీ వెల్లడించారు. మిగిలిన పార్టీలయిన జనసంఘం, సంస్థా కాంగ్రెస్ ఏప్రిల్ ఆఖరు వారంలో గాని, మేనెల మొదటి వారంలో గాని, పార్లమెంట్ సమావేశాలతో కలిసి వచ్చే విధంగా సమావేశమై విలీనం లాంఛనాలను పూర్తి చేస్తాయని ఆయన తెలిపారు ఆ రెండు పార్టీల సమావేశం అనంతరం జనతా పార్టీ సభ్యులు రెండు రోజుల పాటు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు

పార్టీ మారి వచ్చిన వారిని జనతాపార్టీలో చేర్చుకోవడం విషయంలో మీరు అనుసరించే విధానం ఏమిటని అడగ్గా, పార్టీ ఈ విషయంలో ఒక నిర్ణయం చేయవలసి ఉన్నదని, అయితే తమకు తెలిసినంతవరకు పార్టీ ఫిరాయింపులను జనతాపార్టీ సమ్మతించదని శ్రీ అద్వానీ వివరించాడు

దక్షిణాది రాష్ట్రాలలో ఒక రకంగాను, ఉత్తరాది రాష్ట్రాలలో పూర్తి రకంగాను ఒటింగ్ జరిగిందనడం కాదని ఈ రెండు ప్రాంతాలలో రెండు రకాల అంశాలు యీ తేడాకు కారణమయ్యాయని, వాటిని కూలంకషంగా పరిశీలించడం అవసరమని శ్రీ అద్వానీ చెప్పారు బలవంతపు కుటుంబనియంత్రణ విషయంలో దక్షిణాదిన అంతగా అత్యాచారాలు జరగకపోవడం ఒక కారణంగా అనుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు

లోక్‌సభలోపార్టీల బలాబలాలు

న్యూఢిల్లీ, మార్చి22: ఈ రాత్రి 1-30 గంటలకు తెలిసిన ఫలితాలను బట్టి లోక్‌సభలో వివిధ పార్టీలబలాబలాలు ఇలా ఉన్నాయి :

ఫలితాలు వెల్లడిఅయిన స్థానాలు :	539
కాంగ్రెస్: పోటీలేకుండా గెల్చిన 2 స్థానాలతో)	153
బి.ఎల్ డి.(జనతా)	269
ప్ర కాం.	28
ఇతరులు	89

రు. 77 కోట్ల మేరకు అనుబంధ పద్దుల ప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 22 1976—77 సంవత్సరానికి రాష్ట్ర శాసన సభ సభకు 7776 కోట్ల రూపాయలమేరకు అనుబంధపద్దులను రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి వెంగళరెడ్డి నేడు శాసనసభకు సమర్పించారు

శ్రీమతి గాంధి మంత్రివర్గం రాజీనామా: 30 ఏళ్ల కాంగ్రెస్ పాలన అంతం

న్యూఢిల్లీ, మార్చి 22 ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు తమ రాజీనామాను తమ మంత్రివర్గం రాజీనామా తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి డి జత్తికి సమర్పించారు

రాజీనామాను తాత్కాలిక రాష్ట్రపతి ఆమోదిస్తూ, నూతన మంత్రిమండలి ప్రమాణస్వీకారం చేసేవరకు పదవిలో ఉండవలసిందిగా శ్రీమతి గాంధిని, ఆమె సహచరులను కోరారని రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది

శ్రీమతి గాంధి ఈ రోజు ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి నివాసానికి వెళ్ళి, ఆయనతో సుమారు అరగంటసేపు ఉన్నారు

అంతకు ముందు శ్రీమతి గాంధి నివాస భవనంలో మంత్రివర్గం సమావేశమైంది రాజీనామా ఇవ్వాలన్న తమ నిర్ణయాన్ని ఈ సమావేశంలో ఆమె తమ సహచరులకు తెలియజేశారు మంత్రివర్గసమావేశం పూర్తయిన వెంటనే ఆమె తాత్కాలిక రాష్ట్రపతినివాసానికి బయలుదేరి వెళ్లారు

శ్రీమతి గాంధి రాజీనామాతో ఆమె 11 ఏళ్ల పదిపాలన అంతమైంది శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి మరణానంతరం శ్రీమతి గాంధి 1966 జనవరి 24 న ప్రధానమంత్రి పదవిని చేపట్టారు

ఆరవ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడి పోయిన ఫలితంగా శ్రీమతిగాంధి రాజీనామా ఇచ్చారు. ఈ

ఎన్నికలలో రాయ్‌బరేలీలో శ్రీమతి గాంధియే ఓడి పోయారు

స్వతంత్ర భారత దేశంలో 30 సంవత్సరాలపాటు కేంద్రంలో అవిచ్ఛిన్నంగా సాగిన కాంగ్రెస్ పాలన అంతమైంది తొలిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వం ఒకటే, రెండు రోజులలో ఏర్పడబోతోంది.

దేశంలో 19 మాసాల అత్యవసర పరిస్థితి అనంతరం జరిగిన ఆరవ సార్వత్రిక ఎన్నికలలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఓటమి ఫలితంగా శ్రీమతి గాంధి రాజీనామా సమర్పించడంతో ఒక శకం ముగిసింది తమ స్వరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో శ్రీమతి గాంధియే ఓడి పోయారు

శ్రీమతి గాంధి నేటి ఉదయం తమ మంత్రివర్గం రాజీనామాను తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి డి జత్తికి సమర్పించారు నూతన మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసేవరకు ఉండవలిసిందిగా ఆమెను శ్రీ జత్తి కోరారు శ్రీమతి గాంధి స్థానే ప్రధాన మంత్రిపదవిని స్వీకరించే నాయకుని ఎన్నికొనడానికి జనతా, ప్రజాస్వామ్య కాంగ్రెస్‌పార్లమెంటరీ పార్టీలు గురువారం నాడు ఇక్కడ సమావేశం అవుతున్నాయి

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి రాజీనామా లేఖను, ఆ లేఖకు తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ జత్తి పంపిన సమాధానం యీ విషయం ఉన్నాయి

ప్రియమైన రాష్ట్రపతిజీ,

సార్వత్రిక ఎన్నికల ఫలితాల దృష్ట్యా నేను, నా మంత్రిమండలి రాజీనామాను సమర్పిస్తున్నాను.

నా యెడలను, నా సహచరులతో యెడలను మీరు సర్వదా చూపిన ఆదరణకు మీకు కృతజ్ఞతలు

భవదీయ

ఇందిరాగాంధి.

శ్రీమతి గాంధి రాజీనామాను ఆమోదిస్తూ శ్రీ జత్తి యీ విధంగా లేఖ వ్రాశారు.

"మీ, మీ మంత్రిమండలి రాజీనామాను సమర్పిస్తూ 1977 మార్చి 22 న మీరు వ్రాసిన ఉత్తరం అందింది. రాజీనామాను ఆమోదిస్తూ— నూతన ప్రభుత్వం ఏర్పడే వరకు పదవిలో కొనసాగవలసినదిగా మిమ్మల్ని, మీ సహచరులను కోరుతున్నాను.

మీరు, మీ మంత్రివర్గ సహచరులు జీవితానికి చేసిన సేవలకు యీ సందర్భంగా నా అభినందనలు తెలుపుతున్నాను.

గౌరవపూర్వకంగా

బి. డి. జత్తి.

స్వతంత్ర భారత దేశంలో శ్రీమతి గాంధి ఘనమైన ప్రధానమంత్రి తమ తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం ఏర్పడిన లాల్‌బహదూర్‌శాస్త్రి మంత్రివర్గంలో సమాచార శాఖ మంత్రిగా చేశారు. శ్రీ శాస్త్రి మరణించిన తర్వాత 1966 జనవరి 24న

మిగతా 3 వ పేజీలో

జనతా ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం

— శ్రీమతి ఇందిరా గాంధి వాగ్దానం

న్యూఢిల్లీ, మార్చి 22 కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి శ్రీమతి ఇందిరాగాంధి శుభాకాంక్షలు పలుకుతూ జాతికి ఎదురయ్యే సామాన్య సమస్యల విషయంలో తాను, తన కాంగ్రెసుపార్టీ నిర్మాణాత్మక సహకారం నివ్వడానికి సంసిద్ధంగా ఉన్నామని ప్రకటించింది

నేడు ఆమె రాజీనామా చేసిన కొలది గంటల తరువాత విడుదల చేసిన ఆ ప్రకటనలో "ప్రజల సమిష్టి న్యాయనిర్ణయాన్ని గౌరవించి తీరాలి" అన్నారామె ఆనిర్ణయాన్ని నేను, నా సహచరులు మనస్ఫూర్తిగాను వినమ్ర భావంతోను అంగీకరిస్తున్నాము అన్నారు

భారతదేశపు ప్రజాస్వామిక, సమాజవాదీయ, సర్వ ధర్మ సమభావాత్మక పునాదులు పునరుద్ధరింపబడతాయని ఆశిస్తున్నామన్నారు.

తమ ప్రకటనలో శ్రీమతి ఇందిరాగాంధి ఇలా అన్నారు

ఎన్నికలనేవి ప్రజాస్వామిక వ్యవహారణలో ఒక భాగం దానికి మనం బద్ధులమై ఉన్నాం దేశాన్ని శక్తివంతం చేయడం, ప్రజల జీవనాన్ని మెరుగుపరచడంకన్న ఎన్నికల్లో నెగ్గడం గెలవడం ముఖ్యమైనదిగా నేను ఎప్పుడూ చెప్పుతూనే వచ్చాను

ఏర్పడుతున్న కొత్త ప్రభుత్వానికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను భారతదేశపు ప్రజాస్వామ్య సమాజవాదీయ, సర్వధర్మ సమ భావాత్మక పునాదులు పునరుజ్జీవింపబడతాయని ఆశిస్తాను జాతి అవసరమైన సామాన్యమయిన అంశాలలో నేను, కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక సహకారం నీయడానికి సిద్ధంగా ఉన్నాం

ఈ సమాత్తర దేశస్తులమై ఎందుకు పనం గర్విస్తున్నాం ప్రధానమంత్రిగా మీవద్ద సెలవు తీసుకుంటూ, నా సహచరులకు, నా పార్టీకి నాయందు సంవత్సరాల తరబడి విశ్వాసము, ఆదరణ చూపి సహకారమిచ్చిన లక్షలాది పురుషులు, స్త్రీలు, బాలబాలికలకు నా కృతజ్ఞత తెలుపుకొంటున్నాను ప్రజలలో ప్రతి వర్గము ఎడ నా ప్రేమ, శ్రద్ధలు యథాపూర్వంగా నిరూపాత్రం మారక లేకుండా ఉంటాయి నా శక్తి ఉన్నంత వరకు ప్రజలను సేవించాలనేదే బాల్యము నుండి నా ఆశయం అదే సాగిస్తాను ఇప్పటికి, ఎప్పటికి మీకు నా శుభాకాంక్షలు

ఆర్. ఎస్. ఎస్. పై నిషేధం రద్దు

న్యూఢిల్లీ, మార్చి 22 రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ, అనందమార్గ్, జమాతే ఇస్లామీ హింద్ మరి 24 సంస్థలపై విధించబడిన నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం నేడు తొలగించింది

1975 జూన్‌లో ఎమర్జన్సీ విధించిన తరువాత భద్రతా చట్టపు రూల్సు కింద వీటిని నిషేధించడం జరిగింది

నిషేధం తొలగింపబడగానే తీసుకొనదగిన ఆవశ్యక చర్యలన్నిటిని తీసుకొనవలసిందిగా ప్రాంత ప్రభుత్వాలకు సలహాలు ఇవ్వబడింది.

పత్రికలపై సెన్సార్ రద్దు

విజయవాడ, మార్చి 22 వార్తా పత్రికలలో వార్తల ప్రచురణకు సంబంధించి లోగడ ప్రభుత్వం విధించిన ఆంక్షలన్నింటిని పూర్తిగా ప్రభుత్వం తొలగించినట్లు ఆకాశవాణి నేడు ప్రకటించింది.

"ఉగాది" మరియు "శ్రీరామనవమి"
పండుగల సందర్భములను పురస్కరించుకొని
చేనేత వస్త్రముల అమ్మకములపై
20% ప్రత్యేక రిబేటు
తేదీ 8-3-77 నుండి 28-3-77 వరకు
(పండుగలు, పెద్ద రోజులు మినహాయించి)
మా అన్ని విక్రయశాలల్లోను ఇవ్వబడును.
మన్నికకు, నాణ్యతకు మా చేనేత వస్త్రములు పేరు గాంచినవి.
ఈ సదవకాశమును వినియోగించుకొని మా విక్రయశాలలకు విచ్చేసి, తమకు కావలసిన వస్త్రములను విరివిగా కొనగలరని మేము ప్రార్థించుచున్నాము.
ఎమ్మిగనూరు చేనేత సహకార
ఉత్పత్తి మరియు విక్రయ సంఘములు లి.,
నెం. Y 298, ఎమ్మిగనూరు
(కర్నూలు జిల్లా) ఆంధ్రప్రదేశ్.



అంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజినీరువారి కార్యాలయము, వెల్లూరు సర్కిలు వెల్లూరు

సవరణ నెం. 11422/ఎ2/76 తేది 15—3—77

చిట్ టెండరు నోటీసు నెంబరు 34/76—77 తేది 8.3.77 నకు గాను సవరణ.

పై ఉటంకించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 24.3.77 నుండి 27.4.77 తేదికి పొడిగించడమైనది.

1. ఏర్పేడు—గూడూరు రోడ్డు మైలు 42/7 వద్ద రైల్వేలైనుకు లోయ్రిడ్జి నిర్మాణ.

టెండరు పెడ్యూలు కొరకు దరఖాస్తులు తేది 15.4.77 సాయంత్రము 5 గంటల వరకు మూపరింటెండింగు ఇంజినీరు వారి కార్యాలయములో తీసికొనబడును. పరదరు టెండరు పెడ్యూలులు తేది 20.4.77 నుండి 23.4.77 వరకు ఆఫీసు పనివేళలు లోపల మూపరింటెండింగ్ ఇంజినీర్ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

షరా:— ఇతర నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

యస్. గోవిందస్వామి,
ప్రజా పనులు, రహదారులు మరియు భవనముల శాఖ, వెల్లూరు సర్కిలు
వెల్లూరు. పోస్ట్ 1025.

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు

టెండరు నోటీసు

పాత ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు భవనము నందు మూడు అంతస్తుల భవనమును నిర్మించుటకును, సెప్టిక్‌టాంకు, మాన్‌హోల్స్, డ్రెయినేజి పైపు మురుగుపారుదల, సిటీసరఫరా నీటికుళాయి నిర్మాణము పనికి అనుభవం గల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములో పిలువబడిన టెండర్లు 7—4—77 తేది సా. 3.00 గంటల వరకు కోరబడుచున్నవి. (అంచనా విలువ రు. 7,17,820) టెండర్లు అదే రోజు సా. 3—00 గంటలకు తర్వాత తెరువబడును. టెండరు డాకుమెంట్లు 3.4.77 వరకు మాత్రం ఆఫీసువనివేళలో సరఫరా చేయబడును. పై తెలిపిన తేది, సమయములకు తరువాత వచ్చిన టెండర్లు పరిశీలించబడవు. పై తరహా పనులను లోగడ నిర్వహించినట్లు తగిన బుజువులను మరియు ఇంజినీరు సార్టిఫికేటు, ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటులను మరియు సంస్థ అయితే, పార్టనర్‌షిప్ డీడ్‌లను టెండరు ఫారములు జారీచేయుటకుగాను దాఖలు చేయవలెను.

ఆసక్తిగల టెండరర్లు రు. 200లు పైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు (Allocation 385) వారికి చెల్లించి దరిమిలా పొందిన రశీదును దరఖాస్తుకు జత పరచి చీఫ్ ఇంజినీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు, విశాఖపట్టణం వారికి టెండరు ఫారముల జారీకొరకు దాఖలు చేయవలెను.

టెండరు డాకుమెంట్లు ఖరీదుకు, పోస్టల్ చార్జీలను చెల్లించిన డబ్బు ఎట్టి పరిస్థితులో తిరిగి ఇవ్వబడదు.

పై నిబంధనలకు లోబడక ఏ కారణము చూపకయే, ఏ టెండరునైనను టెండరు ఫారములు జారీచేయకుండుటకు చీఫ్‌ఇంజినీర్ వారు హక్కు కలిగి ఉందురు.

చీఫ్ ఇంజినీర్

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజినీరువారి కార్యాలయము, వెల్లూరు సర్కిలు వెల్లూరు

సవరణ నెం. 11422/ఎ2/76 తేది 15—3—77

చిట్ టెండరు నోటీసు నెం, 35/76—77 తేది 19.2.77 నకుగాను సవరణ.

పై ఉటంకించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 25.3.77 నుండి తేది 15.4.77 వరకు పొడిగించడమైనది.

1. నాగలాపురము—వెంగళపాయరోడ్డు కి.మీ 0.00 నుండి 12.00 వరకు ప్రత్యేక మరమత్తులు చేయుట.
2. నాగలాపురము — వెంగళపాయ రోడ్డు 24.00 నుండి 35.20 వరకు ప్రత్యేక మరమత్తులు చేయుట

టెండరు పెడ్యూలు కొరకు దరఖాస్తులు తేది 15.4.77 సాయంత్రము 5 గంటల వరకు మూపరింటెండింగు ఇంజినీరు వారి కార్యాలయములో తీసికొనబడును. పరదరు టెండరు పెడ్యూలులు తేది 20.4.77 నుండి 23.4.77 వరకు ఆఫీసు పనివేళలు లోపల మూపరింటెండింగు ఇంజినీర్ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

షరా:— ఇతర నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

యస్ గోవిందస్వామి,
మూపరింటెండింగు ఇంజినీరు,
ప్రజా పనులు, రహదారులు మరియు భవనముల శాఖ, వెల్లూరు సర్కిలు
వెల్లూరు. పోస్ట్ : 1085

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజినీరువారి కార్యాలయము, వెల్లూరు సర్కిలు వెల్లూరు

సవరణ నెం. 11422/ఎ2/76 తేది 15—3—77

చిట్ టెండరు నోటీసు నెం. 32/76—77 తేది 28.1.77 మరియు సవరణ నోటీసు నెంబరు 11422/ఎ2/76 తేది 19.2.77 లకు గాను సవరణ.

పై ఉటంకించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 25.3.77 నుండి 27.4.77 తేదికి పొడిగించడమైనది.

1. నాగలాపురము—వెంగళపాయరోడ్డు కి.మీ 0.00 నుండి 12.00 వరకు ప్రత్యేక మరమత్తులు చేయుట.
2. నాగలాపురము — వెంగళపాయ రోడ్డు 24.00 నుండి 35.20 వరకు ప్రత్యేక మరమత్తులు చేయుట

టెండరు పెడ్యూలు కొరకు దరఖాస్తులు తేది 15.4.77 సాయంత్రము 5 గంటల వరకు మూపరింటెండింగు ఇంజినీరు వారి కార్యాలయములో తీసికొనబడును. పరదరు టెండరు పెడ్యూలులు తేది 20.4.77 నుండి 23.4.77 వరకు ఆఫీసు పనివేళలు లోపల మూపరింటెండింగు ఇంజినీర్ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

షరా:— ఇతర నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

యస్ గోవిందస్వామి,
మూపరింటెండింగ్ ఇంజినీరు,
ప్రజా పనులు, రహదారులు మరియు భవనముల శాఖ, వెల్లూరు సర్కిలు
వెల్లూరు. పోస్ట్ : 1085

గుడివాడ మున్సిపాలిటి

R.O.C. No 2664/77 A6
Dated 10-3.77

టెండరు నోటీసు

గుడివాడ మునిసిపాలిటీవారిచే శ్రీ వేంకటేశ్వర చెరువుపూర్వపు పైపుల నూతనముగా నిర్మించిన 18 నెలలు తి 1—5—1977 నుండి 31—3—1982 వరకు నిత్యము యిచ్చుటకు తి 14—4—1977న గల ఉదయం గం. 11—41 ని.లకు గుడివాడ మునిసిపల్ ఆఫీసు ఆవరణలో గుడివాడ మునిసిపల్ కమిషనరు మరియు ప్రత్యేకాధికారివారిచే గాని వేరే వారిచే నియమింపబడిన అధికారిచే గాని బహిరంగముగా వేలము పాటలు జరుపబడును. వచరు పాటలో పాల్గొనదలచిన వారు పాట ప్రారంభమునకు ముందుగా ఒక్కొక్క షరతునకు ధరావతు క్రింద రూ 1000/— వెయ్యి రూపాయలున్నూ, ఎగ్రిమెంటు, రిజిస్ట్రేషన్ ఖర్చులు నిమిత్తము రూ 500/— అయిదు వందల రూపాయలు మునిసిపల్ ఖజానాలో చెల్లించవలయును. మరియు రూ.15000లకు తక్కువకానిపక్షాన్ని మరిన పాటను కూడా దాఖలు చేయవలయును. గుడివాడ మునిసిపాలిటీ వారిచే తరువాత వేయబడిన పాటిషేషనులలోని షరతులు నియమములకు లోబడి పాటలో పాల్గొనవలెను. ఇతర వివరములను ఆఫీసు పనివేళలు లోపలో పొందవచ్చును.

(సం) సి. యస్. రాజశేఖరన్,
మునిసిపల్ కమిషనరుఅండ్‌ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
గుడివాడ, తేది 10—3—77

ది పాలేరు కోఆపరేటివు సుగర్‌లిమిటెడ్

రాజేశ్వరపురం, (Hqrs.) ఖమ్మం

టెండరు నోటీసు 1/76-77

31—3—77వ తేది సాయంత్రము 3 గంటల వరకు ఈ క్రింద చూపబడిన పనికి పాలేరు మహాత్మ చక్కెరఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు ఖమ్మంగారిచే నియోగింపబడిన టెండర్లు కోరబడుచున్నవి. రాష్ట్రఇంజినీరింగ్ శాఖలోనూ, మునిసిపాలిటీ, జిల్లా పరిషత్‌లో రిజిస్టర్‌కాబడిన కాంట్రాక్టర్లు టెండరు దాఖలు చేయుటకు అర్హులు.

25—3—77వ తేదిన సాయంత్రము 5 గంటల వరకు టెండరు పెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు స్వీకరించబడును. పై నిబంధనలకు లోబడిన సమయము మించివచ్చిన దరఖాస్తులు మరియు టెండరుపెడ్యూళ్ళు అరీదుకు పరియుగునపై కూడు లేని దరఖాస్తులు నిరాకరించబడును.

[2] టెండరు పెడ్యూళ్ల ఖరీదు ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో చెల్లించి పొందినట్లు బ్రాంచీచేయబడిన డిమాండు డ్రాఫ్టు రూపములో పాలేరు మహాత్మ చక్కెరఫ్యాక్టరీ ఖమ్మం, మేనేజింగ్ డైరెక్టరుగారికి చెల్లించి పొందవలెను.

[3] టెండరు పెడ్యూళ్ళు 26.3.77 తేది నుండి 30—3—77వ తేదివరకుఆఫీసు పనివేళలో ఇవ్వబడును. పోస్టులో పంపబడవు.

[4] ధరావత్తు లేని టెండర్లు, అసమగ్రముగా అందిన టెండర్లు నిరాకరించబడును. ప్రధాన ధరావతు సొమ్ము బ్రాంచీచేయబడిన డిమాండ్ డ్రాఫ్టు రూపములో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో, పాలేరు సహకార చక్కెర ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరుగారికి చెల్లించి పంపవచ్చును.

[5] ఒకదానిపైనను లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు ఏ కారణము లేకుండగనే ఈ దిగువ సంతకందారునకు హక్కుకలదు.

పని వివరము:—రాజేశ్వరపురం, ఖమ్మంజిల్లా సహకార పంచదారఫ్యాక్టరీ ఆవరణలో క్యాంటీన్ బిల్డింగ్ కట్టుట. అప్రోచిరోడునేయుట మరియు ముళ్లతీగతోకంచె ఏర్పాటు చేయుట.

మొత్తము పనులు—2 అక్షరాపాయలు.
ప్రధానధరావత్తు సొమ్ము—రూ.5000
టెండరు పెడ్యూళ్ళఖరీదు—రూ52.50
కాంట్రాక్టు—లంప్‌సమ్.
పనిపూర్తిచేయు కాలము—2 నెలలు.

మేనేజింగు డైరెక్టరు,
పాలేరు సహకార పంచదారఫ్యాక్టరీ లిమిటెడ్
ఖమ్మం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల (రహదారులు మరియు భవనముల) శాఖ

చిట్ టెండరు నోటీసు నెం. 81/76-77 ది 12-3-77

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లంపసమ్ కాంట్రాక్టు పద్ధతిపై మూపరింటెండింగు ఇంజినీరు, భవన రహదారులంశాఖ, విశాఖపట్టణము వారికే పేలు వేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ పీడబ్ల్యుడీలో నమోదు చేయబడి పనిచేయుచూ మదుపరిచబడిన తరగతికి చెందిన కాంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపేనీల వద్ద నుండియు కోరబడుచున్నది. టెండర్లు తేది. 22—4—77 సాయంత్రము గం. 3.00 వరకు తీసుకొనబడును. అదే రోజున టెండర్లు గం. 3.30 వి. లకు తెరువబడును.

పని నెంబరు	పని పేరు	ధరావత్తు సొమ్ము టెండరుతో పాటు డిమాండు డ్రాఫ్టు లేక పోస్టల్ ఆర్డరు	ధరావత్తు సొమ్ము ఏ అగ్రిమెంటు సమయమున బ్యాంకుగ్యారంటీ ద్వారా	ధరావత్తు సొమ్ము ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుకు కట్టవలసినది	టెండరు పెడ్యూలు ఖరీదు అమ్మబడు వన్నుతోసహా	పనిపూర్తి చేయు కాలము	పనికి టెండర్ పెట్టుటకు అర్హతైన కాంట్రాక్టర్లు
1.	సర్వేపల్లెం— పొంగరం రోడ్డు పీడబ్ల్యు మైలు 18/5 (కి.మీ 27.685) వద్ద రైల్వే ఓవర్‌బ్రిడ్జికి ఎప్రోచ్ రోడ్డుల చేయుట.	రు. 19950	రు. 13300	విశాఖపట్టణం	104.26	15 నెలలు	టెండరు తరగతి ఆ పైన

2. టెండరు పత్రముల కొరకు అప్లికేషన్లు తేది. 11—4—77 వరకు తీసుకొనబడును.
3. టెండరు పెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో 882 పీడబ్ల్యు. రెమిటెన్సు III అడర్ రెమిటెన్సు బుకు పైనపేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారి పేరున చలాన రిజిస్ట్రేషను తాలూకు ధృవ పత్రముల నకలుతో కూడా పంపవలయును క్రాసు చేసిన డిమాండు డ్రాఫ్టులు పై మదుపరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారి పేర బుక్ కట్టి జతపరచినవీ లభించనబడును. డిమాండు డ్రాఫ్టులు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారి హెడ్ క్వార్టర్సులో కాక యితర బ్యాంకులలో కట్టినయెడల రిజక్ట్ ఫార్మలను అవసరమగు రూ. 2 (రెండురూపాయలు) కట్టవలయును.
4. టెండరు పత్రములు కొరకు తేది. 11—4—77వ చేరిన సరియైన దరఖాస్తులకు, ఆ దరఖాస్తుదారులకు ది. 15—4—77నుండి ది. 18—4—77 వరకు మూపరింటెండింగు ఇంజినీరు వారి కార్యాలయములో ఇవ్వగలరు. టెండరు పత్రములు పోస్టులో పంపగోరు వారు వారి అప్లికేషనుతోపాటు 25 × 40 సెం.మీ. పైజా ఖాళీ కవరు పై పరిపడు స్టాంపులు అంటించి చిరునామాగ్రాసి జత పరచినచో పంపబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణము చేతనైనను చేరకపోయినచో అందవైనచో మూపరింటెండింగు ఇంజినీరు వారికి ఎట్టి బాధ్యత లేదు.
5. మూపరింటెండింగు ఇంజినీరు వారు ఏ టెండరునైనను ఏ కారణము మదుపరించకనే తిరస్కరించు అధికారము పొందియున్నారు.
6. ఫుట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమ చేసిన సొమ్ము వాపసు చేయబడదు.

టి కృష్ణమూర్తి
మూపరింటెండింగు ఇంజినీరు.
రహదారులు మరియు భవనముల శాఖ విశాఖపట్టణము.

పూల్వూరునుంచి కమలా బహుగుణ విజయం

అస్సాం, మార్చి 22 : పూల్వూరు నియోజకవర్గం నుంచి ప్రజాస్వామ్య కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి కమలాబహుగుణ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ లక్ష్మీధర్ బరుపాత్రపై 40923 ఓట్లతో ఓడించి పార్టీ నిలబెట్టిన అభ్యర్థి శ్రీ పరుపాత్రపై 28553 ఓట్లతో ఓడించి పార్టీ నిలబెట్టిన

జనతా, సి.ఎఫ్.డి. విలీనంపై నేడే ఖరారు నిర్ణయం: రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22: జనతాపార్టీతో విలీనం సమస్యపై తుది నిర్ణయంతీసుకునేందుకు ప్రజాస్వామిక కాంగ్రెస్ అగ్ర నాయకులు రేపు ఖండ సమావేశమవుతున్నారని ప్రజాస్వామిక కాంగ్రెస్ [సి.ఎఫ్.డి.] అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ ప్రకటించారు.

విలీనం విషయంలో తమ పార్టీలోనూ ఒక విస్తృతమైన చర్చ జరగవలసి ఉన్నదనీ, అప్పటికిగాని కూలంకషంగా నిర్ణయించజాలనీ, అధ్యక్షవారు సమర్థనీయ సిద్ధమైన స్థితిలో వున్నామని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

రెండు పార్టీల విలీనం కావాలని ప్రజలు ప్రకటించిన నిర్ణయాన్ని పరిశీలించి ఆయన దృష్టికి తీసుకురావడం కేవలం సమాధానంతో తుదిదశలోనే తగిన నిర్ణయం తీసుకోగలమని తాయని ఆయన చెప్పారు.

ప్రశ్న: ప్రధాని మీకు చెప్పుకుంటేనే ఎన్నికలు ఆలస్యమవుతున్నాయా? ఆయన మీకు నిజంగా వున్నారా?

శ్రీ జగ్‌జీవన్‌రామ్: దేశం వాస్తవాలను గమనించి ఆయన దృష్టిని మళ్ళించడానికే ఆయన ప్రయత్నిస్తున్నారా? లేదు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, వాయుకర్ణ సమస్యపై సి.ఎఫ్.డి. జనతా పార్టీల మధ్య చర్చలు జరిపేందుకు ఏర్పాటు చేశారు.

సి ప్రధాన అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరడానికి అడ్డుగా ఉన్నారని ప్రశ్నించగా, ఈ విషయంలో ఆయన వైఖరిని దాచేస్తూ, ఆయనతో మేమంతా సమావేశమవుతామని శ్రీ జగ్‌జీవన్‌రామ్ జవాబిచ్చారు.

ప్రధాన ఇందిరాగాంధి ప్రధాని కాకుండా మారు తేరుండా పోయిన, దేశ పరిస్థితులు విడ్డతాయని ఆయన అన్నారు. పార్టీకి లేకుండా పోయినట్లు పాత్రికేయులు ప్రశ్నకు అధ్యక్షుడు సమాధానమిస్తూ, ఆయన ఇలా చెప్పారు.

ప్రభుత్వాన్ని మూడింట రెండువంతుల మెజారిటీ లేకుండా రాజ్యాంగాన్ని సవరించడం కష్టంకాదా అని అడగ్గా, మారు మూడింట రెండువంతుల మెజారిటీలేదని మేము అనుకోవడంలేదు శ్రీ రామ్ జవాబిచ్చారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, రమణ దాసు పత్రికా సమావేశానికి శ్రీ సుబ్రహ్మణ్యం రామనాథన్ రాసిన లేఖ రాయలు తమకు తెలియవని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు శ్రీ సుబ్రహ్మణ్యం సి.ఎఫ్.డి. లో చేరే అవకాశాలు ఉన్నాయా అని అడగ్గా, ఆ విషయాన్ని ఆయనే చెప్పాలని ఆయన సమాధానమిచ్చారు.

కేరళలో సీపీఐ సంస్థలు వేసిన వాటి విశ్వాస ఓట్లపైనే పని చేయగలదని ఆయన చెప్పారు.

కేరళ శాసనసభలో ఏకైక మహిళ

తిరువనంతపురం, మార్చి 22: కేరళ శాసనసభకు జరిగిన ఎన్నికలలో 11 మంది మహిళా అభ్యర్థులు పోటీచేయగా వారిలో మార్క్సిస్టు కమ్యూనిస్టు అభ్యర్థిని శ్రీమతి భారతి రంజన్ మాత్రమే గెలుపొందారు.

మొత్తం 139 స్థానాలకు గాను కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీమతి కె. ఆర్. గౌరి, ఇండియా నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి సెల్వమ్మలు పరాజయం పొందారు. వీరు ఇంతకు ముందుకూడా సభ్యురాలుగా పనిచేశారు. కాంగ్రెస్ నేత కూడా తన నియోజకవర్గంలో పరాజయం గెలిచింది.

డి. ఎం. కె. కేరళ శాఖ మాత్రమే పట్టింది. అందులో ఆమె ప్రతిష్ఠాత్మకమైన స్థానంగా చెప్పుకున్న డి. ఎం. కె. అగ్ర నాయకుడు ఆ రాష్ట్రం 40 మంది ఓట్ల తేడాతో పుదుచ్చేరి ఎమ్మెల్యే ఎ. డి. ఎం. కె. ప్రధాన కార్యదర్శి శ్రీమతి పారంపరి ఓడించారు. జనతాపార్టీ పెద్దలు ఇద్దరు

తంటలు పంచాంగం

శ్రీ సింగల వారు సం. చైత్ర శు. పంచమి :
1977వ సం మార్చి 23 బుధవారం బుధః శు. పంచమి 24.00, భరణి: తె. 5.16, వర్జ్యం సా 1.06 మొదలు 2.54 వరకు.

1977వ సం. మార్చి 24 గురువారం గురః శు షష్ఠి ఉ. 7.31, భరణి: తె. 24.00, వర్జ్యం: తె. 6.47 మొదలు 8.35 వరకు.

కీ॥ శే॥ నేలటూరి వేంకట రమణయ్య గారు
సంపాదకులు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒకరోజయితే యువరాణిగా
పరిపాలన యత్నియము తన సమరంబుకనగ దా
కొనుటకు పని పేయుటకికి
పరాయణులు శరణుధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సింగరు వారు సం. చైత్ర శు. పంచమి : బుధవారం

కీ. శే. నేలటూరి వెంకట రమణయ్యగారు

నేలటూరి వెంకట రమణయ్య గారి మాతృ భాష తమిళం. కాని, ఆయన తెలుగువారికి చెప్పలేనంత మేలుచేశారు. భారతదేశం అంతటా జాతీయ చైతన్యం మేలుకుంటున్న కాలంలో, భారతీయులు తమ గతాన్ని గురించి తెలుసుకొనటానికి ఆత్రుత చెందుతున్న కాలంలో తెలుగువారిలో కూడా తమ చరిత్ర పట్ల ఆసక్తి బాగా పెరిగిపోయింది. భారత జాతీయోద్యమంలో ఇదంతా ఒక ముఖ్య మయిన అంశం. పాశ్చాత్య శాస్త్రాలలో పెంపొందిన పద్ధతులు చరిత్ర పరిశోధనకి ఒక కొత్త మలుపునిచ్చాయి. నేలటూరి వెంకట రమణయ్యగారు ఆంధ్ర దేశంలో ఆధునిక చరిత్ర పరిశోధనకి పునాదులు వేసిన వారిలో ఒకరు. హైందవ దేవాలయ నిర్మాణం, చాళుక్యులు, విష్ణు కుండినులు, పల్లవులు మొదలయిన రాజ వంశాలని గురించి వెంకటరమణయ్యగారు మౌలిక పరిశోధనలు జరిపారు. సాహిత్యం నుంచి పురావస్తు శాస్త్రం దాకా ఆయన అనుశీలన పరిధిలోనివే. ఆయనకి అంధ్రదేశం అంటే ప్రేమ ఎక్కువ. మద్రాసు నుంచి హైదరాబాదుకి మారిపోయారు. ఆయన పాండిత్యానికి, ప్రతిభకి తగిన గుర్తింపు ఉన్నప్పటికీ వెంకట రమణయ్యగారి వంటి వారు వార్ధక్యంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు కొన్ని ఏర్పాటు చేయటం ప్రభుత్వం కర్తవ్యాలలో ఒకటి అని పిస్తుంది. నేలటూరి వెంకట రమణయ్యగారి అస్తమయం వలన ఒక [illegible] లోటు ఏర్పడింది. [illegible] ఆయన రచనలు అనీ అందు బాటులో లేవు. ఆయన చేసిన సాహిత్య సేవకి చిహ్నంగా కనీసం ఒక స్మారక సంపుటి మయిన త్వరలో వెలువడగలదని ఆశించాలి.

పార్టీలో ప్రజాస్వామ్యం

ఏంతో వైవిధ్యంకల భారత దేశంలో మహాత్మా గాంధీ నాయకత్వం కింద కాంగ్రెసుపార్టీ ఒక అపూర్వమైన జాతీయోద్యమంగా రూపొందింది. స్వాతంత్ర్యం రాక ముందే ఎన్నో మార్పులు వచ్చి పోతూ ఉండేవి కాని మొత్తం మీద కాంగ్రెసు వారు సర్దార్‌వల్లభాయ్ పటేల్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూవంటివారి నాయకత్వంకింద ఐకమత్యతతోనే కలిసి పనిచేసేవారు. సిద్ధాంతాలకి సంబంధించిన విభేదాల వలన అయితేనేమి, వ్యక్తిగత మయిన విభేదాల వలన అయితేనేమి జాతీయ భావాలు కొరవడని వారు కొందరు కాంగ్రెసుకి దూరమయి పోతూవచ్చారు. మరి కొందరు విదేశాలలో కొందరి ప్రభావానికి లోనవటం వలన దూరంఅయ్యారు. కొన్ని పరిణామాలఫలితంగా ఇటువంటి వారు కొందరు కాంగ్రెసుకి సన్నిహితులయినప్పటికీ విజయమైన మైత్రి పెంపొందినట్లు తోచదు. ఎటువంటి రాజకీయ పక్షంలో నయినా సమాజం మొత్తం మీద చలామణీలో ఉండే ప్రజాస్వామ్య సిద్ధాంతాలకి విలువ ఉండాలి. భారతదేశంలో ఆధునిక రాజకీయ సాంప్రదాయాలు కొన్ని ఇటీవల వాడుకలోకి వచ్చినప్పటికీ కనీసం ఇక్కడి సమాజంలోని వైవిధ్యమైనా కాంగ్రెసుపార్టీలో ప్రజాస్వామ్య సిద్ధాంతాలకి అంతా వోని కలుగకుండా కాపాడుతూ వచ్చిందని భావించాలి. అయితే కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెసుపార్టీలో అధికారం కేంద్రీకృతం అయ్యేధోరణి పెరుగుతూ వచ్చిందనికూడా అనుకొనతప్పదు. ఈ ధోరణి ఫలితంగా కాంగ్రెసు పార్టీ బలహీనం అవుతూ వచ్చింది. తాత్కాలికంగా ఒకేవర్గంవారికే పనిచెయ్యాలయింది. కానిచివరికి పార్టీకి, దేశానికిపోని కలిగింది. కాంగ్రెసువారికి, జనతా వారికి మధ్య పెద్ద తేడాలు ఉన్నాయని నమ్మటం కష్టం. ప్రజాస్వామ్యంలో ఇచ్చి పుచ్చుకొనడాలు తప్పవు. రాజకీయవేత్తలు వీలయినంతవరకు పరస్పర విరుద్ధంగా ప్రవర్తించే వర్గాలవారిలో ఎక్కువ మందికి తక్కువ అసంతృప్తి కలిగించే పరిష్కారాలని ఇవ్వాలని కొందరి నమ్మకం. వ్యక్తులకన్నా సంస్థలు, సంస్థలకన్నా దేశం గొప్పవి అనుకొనటంలో తప్పు లేదనిపిస్తుంది. కాంగ్రెసుపార్టీ పని అయిపోయినట్లు కొందరు విదేశీయుల వ్యాఖ్యానిస్తున్నారు. కొంత ఆత్మపరీక్షతో, కొన్ని సర్దుబాటులతో ఇంకా కొన్ని సంస్కరణలతో మనం తం బద్ధవిరోధుల వలె ప్రవర్తించే వారు పరస్పర సహకారంతో దేశం అభివృద్ధి కోసం పాటుపడి పని చెయ్యవచ్చు.

డాక్టర్ నేలటూరి వెంకట రమణయ్య మృతి : ఉపమ ఖచారి తక పరిశోధకులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 22 మధ్యప్రదేశ్ చరిత్రకి పరిశోధకులు డాక్టర్ నేలటూరి వెంకటరమణయ్య నవవారం సాయంత్రం ఇక్కడి ఇంటర్ ఆసుపత్రిలో కన్నుమూశారు. వీరి వయస్సు 84 సంవత్సరాలు.

ఆంధ్ర దేశ చరిత్ర పైనముఖ్యంగా తూర్పు చాళుక్యులు, విజయనగర సామ్రాజ్య చరిత్ర పైనా ఆయన విశేష కృషి చేశారు. ఈ కాలానికి సంబంధించి ఆయన అభిప్రాయం ప్రామాణికంగా పరిగణించబడుతున్నది. సంస్కృతాంధ్ర భాషలలో విశేష ప్రజ్ఞాప్రావీణ్యులు డాక్టర్ వెంకటరమణయ్య 1893 వ సంవత్సరంలో నెల్లూరు జిల్లా నేలటూరు గ్రామంలో ఒక పేద కుటుంబంలో జన్మించారు. పేదరికం వల్ల పైకి వచ్చి ప్రముఖస్థానాన్ని అధిరోహించారు. డాక్టర్ వెంకట రమణయ్యమద్రాసు క్రిస్టియన్ కాలేజీలోను విశ్వవిద్యాలయంలోను చదివి, పదవీవిరమణ చేశారు. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా చాలా కాలం పని చేశారు. ఎటువంటి జిల్లాల నుండి అనేక ప్రాచీన శాసనాలను సేకరించి పరిష్కరించారు. వాటిని అన్నింటినీ ఆ శాఖవారు ఇటీవలి కాలంలో ప్రచురించడం ప్రారంభించారు.

డాక్టర్ వెంకటరమణయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

జనతా వియం

బీహార్‌లోని వైశాలి నియోజకవర్గంలో జనతాఅభ్యర్థి శ్రీ విద్యాధర నారాయణ్ సింగ్ కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ వాజలీకిశోర్ సింగ్‌పై సమీప ప్రత్యర్థి 2 లక్షల ఓట్ల మెజారిటీతో ఓడించారు.

అందరికీ సన్మానాల్లో అందంలేదు.... అర్క సోమయాజికి అలాకాదు

"నాకు సన్మానాలంటే ఇష్టంలేదు. నేనసలు సన్మానసభలకు వెళ్లను. ఇదిసన్మాన సభ అని నాకు ముందుగా తెలియదు. కూడా అయినా నాకీ సన్మాన సభకు రావడం చాలా సంతోషంగా ఉంది

"ఏదో ఒక విషయంలో మహా ప్రతిభను సాధించిన వారికిసన్మానం చేయడంభావ్యమే దానివల్ల అయినప్పు గురించి, ఆ ప్రతిభను గురించి, ఆ విషయాన్ని గురించి ప్రజలకు తెలుస్తుంది"

ఇవన్నీ మంత్రి మండలి వెంకట కృష్ణారావుగారు ఓనన్మాన (అభినందన) సభలో అన్న మాటలు అది ఆ ధూళిపాళ అర్క సోమయాజిగారి సన్మాన సభ

అర్క సోమయాజిగారు ప్రాచీనాధునిక గణితశాస్త్ర నిష్ణాతులు జ్యోతిశ్శాస్త్ర నిధి సంస్కృత సాహిత్యవేత్త వైదిక విజ్ఞాన పరిశోధకుడు తిరుపతి హిందూ ధర్మ పరిషత్తు కార్యదర్శి ఆయ ఆజీవిత్య రాష్ట్రపతి సమ్మానం వచ్చింది సన్మాన సందర్భం అది

సోమయాజిగారికి అనేక విద్యలొచ్చు అందు గణితావధానంఒకటి ఏమోలెక్కలు చెప్పడం మాత్రమేకాదు. ఆయనకు ఏడ్నా లాశిచక్రం, అంకెల చక్రం ఇస్తే ఆయన ఆ జాతకుడి జననసమయం చెప్పగలరు ఇది అందరి వలా కాదు అందరి ప్రతిభ ఆ విషయం తెలిసిన వారికి అర్థమయినంతగా అందరికీ అర్థం కాదను కొండి

శ్రీ సోమయాజులు మద్రాసు విశ్వవిద్యాలయంలో ఉన్నత శ్రేణిలో భగోళశాస్త్రంలో ఎం ఏ పట్టం పొందారు వారి పి హెచ్ డి థీసిస్‌నుకర్నాటక విశ్వవిద్యాలయం ప్రచురించింది

వారి సంస్కృత కావ్యం బ్రహ్మాంజరి, జ్యోతిర్విజ్ఞానం అనే గ్రంథం ఉత్తర ప్రదేశ బహుమతులపందాయి అందు రెండవ దానిని వారణాసి విశ్వవిద్యాలయం ప్రచురించింది వారు సంస్కృతంలో చేసిన గణితశాస్త్రాన్ని కేంద్ర విద్యాశాఖ ప్రచురించింది ఆంగ్లంలోను సంస్కృతంలోనువారు వ్రాసిభాస్కరాచార్యగాసిద్ధాంత శిరోమణి 40 వేం రూపాయలవ్యయంతో రాష్ట్రీయ సంస్కృత సంస్థానం ప్రచురిస్తోంది.

వారు అలంకరిస్తున్న పదవులలో కొన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయ గణితశాస్త్ర సమితిఅధ్యక్షత సంస్కృతసంస్థానఆచార్య పరీక్షాధికారి మద్రాసు విశ్వవిద్యాలయ జ్యోతిష శిరోమణిపరీక్షాధికారి కేంద్రీయ సంస్కృత విద్యాపీఠంలో ఖగోళ శాస్త్ర ఆధ్యాపకులుగా పని చేశారు కొంత కాలం భీమవరం కళాశాలకు ప్రధానాచార్యులు

శ్రీ సోమయాజులు రాజమండ్రి వద్ద వేల్పూరులో 68ఏండ్ల క్రితం జన్మించారు సోమయాజులుగారికి మొదట తనఆంగ్ల విద్యాదులు తెలియవు వేదం తెలుసు అందులోని గణితశాస్త్రం తెలుసు అయితే పాశ్చాత్య గణితశాస్త్రం తెలియనిదే ప్రయోజనం లేదన్నారెవరో దానితో ఆంగ్లసూనేర్చుకోడం మొదలు పెట్టారాయన లండన్‌లో మహా ఎండితులై కూర్చున్నారు

ఆయనంటారు 'ప్రతి విద్యార్థికి లంగ్లం, ఒక సైన్సు, సంస్కృతం— ఈ మూడూనేర్చితేచాలు అన్నీ అందరికీమారి పోయేవక్కరలేదు' అని

'సాంద్ర విద్యాబోధ లేక పోతే మనకు మహాత్తర విద్వాంసులు లభించరు ఓరామన్ ఓ రామానుజం ఇలాంటివారు తయారు కారు' అంటారాయన విద్యావిధానంలో సంస్కరణ కోరుతూ

'ఊళ్లో ఉన్నవాళ్లు పేర్లన్నీ బట్టీ పట్టించారనుకోండి ఏమిటిపస్తుంది దాని వల్ల ? సాంద్ర విద్యలో ప్రతిభ పెరుగుతుంది అంటూ ఆయన ఒక సవాలు మీరుతున్నారు

'సాధారణ ప్రతిభగల ఒక ఎనిమిదేండ్ల పిల్లవానిని నాకుపప్పగించండి 14వ ఏటికి అతడిచేత ఎం ఏ గణితం చేయిస్తాను అతడి చేత మీరు ఎంత పరిశోధన పనయినా చేయించుకోవచ్చు అంటారు ఆయన

—ఒక అభిమాని

ఉత్తరప్రదేశ్ లో మొత్తం 85 స్థానాలు జనతావే

న్యూఢిల్లీ, మార్చి 22 ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 85 లోక్‌సభ సీటాలు జనతా ప్రజాస్వామ్య కాంగ్రెస్ కూటమి కైవసమైపోయినవి. 71 నియోజకవర్గాలలో 73 స్థానాలు గెల్చుకున్న కాంగ్రెస్, ఈపాటి ఒక్కస్థానం కూడాగెల్చుకోలేక పోయింది. ప్రధానమంత్రి శ్రీమతిగాంధీ ఆమె కుమారుడు శ్రీ సంజయగాంధి మహామేమేమంది అతిరథ మహారథులైన కాంగ్రెస్ నాయకులనేకులు వేలకొద్దిగారు పిలిలో మంత్రులు బాలగోవిందవర్మ, శ్రీమతి మహీరోహుత్గి, మాజీమంత్రి దినేష్‌సింగ్‌లుఉన్నారు

బీహార్‌లో మొత్తం 54 సీటాలకు ఫలితాలు తెలిసిన 48 స్థానాలలో 40స్థానాలు జనతాపార్టీకి 8 స్థానాలు ప్రజాస్వామ్య కాంగ్రెస్‌కు లభించాయి కాంగ్రెసుకు ఒక్క స్థానంకూడా రాలేదు

పంజాబ్‌లో మొత్తం 13 స్థానాలకు 10 స్థానాలు ఫలితాలు వెల్లడించారు. అకాలీదల్‌కు 6, జనతాకు 3, సి పి ఐకి 1 వచ్చాయి కాంగ్రెసుకు ఒక్క స్థానంకూడా దకరాలేదు

పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 42 స్థానాలకు 28 స్థానాల ఫలితాలు తెలిశాయి జనతా 6, ప్రజాస్వామ్య కాంగ్రెస్ 2, సి పి ఐ. [మార్క్సిస్టు] 13, ఫార్వర్డ్ బ్లాక్3 ఇండిపెండెంట్ 2రాగా కాంగ్రెస్‌కు 1మాత్రం వచ్చింది.

జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 6 స్థానాలకు 2 స్థానాల ఫలితాలు ప్రకటించబడినాయి. కాంగ్రెసు 1, నేషనల్ కాన్ఫరెన్స్ 1,

కర్నాటకలో మొత్తం 28 స్థానాలకు ఫలితాలు తెలిశాయి కాంగ్రెసు 26, జనతా2.

కేరళలో మొత్తం 2 స్థానాలలో 1 స్థానం ఫలితంవెలువడింది అదికాంగ్రెస్‌కు లభించింది

మధ్యప్రదేశ్‌లో మొత్తం 42 స్థానాలలో 34 స్థానాల ఫలితాలు వెలువడ్డినాయి అందు జనతా 32 రిపబ్లికన్ పార్టీ ఇండిపెండెంట్ 1 కాంగ్రెసుకు ఒకటికూడా రాలేదు

అరుణాచల్‌ప్రదేశ్‌లో మొత్తం 2 స్థానాలకు ఫలితాలు తెలిశాయి కాంగ్రెస్1, ఇండిపెండెంట్ 1

మహారాష్ట్రలో మొత్తం 48 సీటాలకు ఫలితాలు తెలిశాయి జనతా 19, కాంగ్రెసు 20, పి వి పార్టీ 5, సి పి ఎం. 3, ఆర్ పి ఐ [బోర్గాడే] 1

ఆస్సాం మొత్తం 14 స్థానాలకు 9 స్థానాల ఫలితాలు వెలువడ్డాయి కాంగ్రెస్ 7, జనతా 2

హర్యానా మొత్తం 10స్థానాలకు6 స్థానాల ఫలితాలు తెలిశాయి 6 సీటాలజనతాకే దక్కాయి

తమిళనాడులో మొత్తం 39 స్థానాలకు ఫలితాలు తెలిశాయి కాంగ్రెస్ ఎ డి ఎం కె 18 సి పి ఐ 3] ఎనతా

మాలవీయ, షానవాజ్ ఖాన్, చంద్రజిత్ యాదవ్, థిల్లాన్, ఎ పి. శర్మ, శంకరగిరి ఓటమి

యు పి లో దోమరియాగంజ్ నియోజకవర్గంలో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె డి మాలవీయ జనతా అభ్యర్థి శ్రీ మాధవప్రసాద్‌త్రిపాఠి చేతులో ఓడిపోయారు

సురేంద్రపాల్ సింగ్ ఓటమి

యు పి లోని ఎలందూర్ నియోజకవర్గంలో జనతా అభ్యర్థి శ్రీ మహ్మద్ షాన్ ఖాన్ తన సమీప ప్రత్యర్థి కేంద్రమంత్రి శ్రీ సురేంద్ర పాల్ సింగ్‌ను ఓడించారు

షానవాజ్ ఖాన్ ఓటమి

యు పి లోని మీరట్ నియోజకవర్గంలో కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ జనతా అభ్యర్థి శ్రీ కైలాష్‌ప్రకాష్ చేతుల్లో ఓడిపోయారు ఇక్కడ మొత్తం ఏడుగురు పోటీ చేశారు

కేంద్రమంత్రి ఎ. పి. శర్మ ఓటమి

